


# సైబర్ నేరాలకు చెక్

ప్రజలకు అందుబాటులో సైబర్ థాణా

వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్

వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 65 శనివారం | 02 సెప్టెంబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5




# ఒక్కటవుతున్నారు..

## రేపు పద్మశాలి శంఖారావం

హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో ఏర్పాట్లు

వేలాదిగా తరలి రానున్న కుల బాంధవులు

రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగడమే లక్ష్యంగా పడుతున్న అడుగులు



ఇంతకాలం చెట్టుకొకరు.. పుట్టకొకరుగా ఉన్న పద్మశాలీలంతా ఒక్కటవుతున్నారు. రాజకీయ పార్టీలు ప్రాధాన్యం ఇవ్వాలంటే కులంలో చైతన్యం రావాల్సిన అవసరం ఉందని గుర్తించారు. రాష్ట్రంలో కులాల పరంగా అత్యధిక జనాభా కలిగి ఉన్నప్పటికీ సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా పాలకులు నిర్లక్ష్యం చేయడంపై నిలదీస్తున్నారు. అమాయకులైన పద్మశాలీలను ఇంతకాలం అన్ని రాజకీయ పార్టీలు కేవలం 'ఓటు బ్యాంక్' గా వాడుకుని వదిలేయడం ఇక చెల్లదంటూ హెచ్చరిస్తున్నారు.
జనాభా దామాషా ప్రకారం తమకు దక్కాల్సిన ప్రాధాన్యం దక్కాలంటున్నారు. అన్ని రాజకీయ పార్టీలు పద్మశాలీలకు తగిన ప్రాధాన్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. లేకుంటే త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చూపించేందుకు పద్మశాలీలంతా ఏకమవుతున్నారు. అందులో భాగంగానే హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో ఆదివారం పద్మశాలీలు శంఖారావం పూరించనున్నారు. - వరంగల్ వాయిస్, వరంగల్

వివరాలు 2లో..




## విద్యార్థులంటే ఇంత నిర్లక్ష్యమా..?

సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం

సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్‌లో ఆకస్మిక తనిఖీలు

ఎంజీఎంలో చికిత్స పొందుతున్న విద్యార్థులకు భరోసా

## అంతరిక్ష పరిశోధనల్లో మరో అడుగు

నింగిలోకి దూసుకెళ్లిన ఆదిత్యా ఎల్-1 శాటిలైట్

సూర్యుడిపై పరిశోధనలకు ఇస్రో ప్రయత్నం




## దళిత ద్రోహి పల్లా రాజేశ్వర్ రెడ్డి

షర్టు విప్పి ముత్తిరెడ్డి నిరసన





# ఒక్కటవుతున్నారు..

**రేపు పద్మశాలి శంఖారావం**

**హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో ఏర్పాట్లు**

**వేలాదిగా తరలి రానున్న కుల బాంధవులు**

**రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగడమే లక్ష్యంగా పడుతున్న అడుగులు**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్రంలో పద్మశాలీలు 40 లక్షలకు పైగా ఉన్నారు. సుమారు ఇరవైకి పైగా అసెంబ్లీ నియోజకవర్గాల్లో పద్మశాలీలు శాసించే స్థాయిలో ఓటు బ్యాంక్ కలిగి ఉన్నారు. మరో ఐదారు నియోజకవర్గాలను ప్రభావితం చేయగలరు. అయినప్పటికీ అసెంబ్లీలో ఒక్క పద్మశాలి లేకపోవడాన్ని జీర్ణించుకోలేక పోతున్నారు. జనాభా దామాషా ప్రకారం 18 శాసనసభ స్థానాలు పద్మశాలీలకు దక్కాల్సి ఉన్నా ఆ దిశగా అడుగులు పడకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జనాభాలో రెండు, మూడు శాతం మాత్రమే ఉన్న ఉన్నత కులాలకు అధిక ప్రాధాన్యం దక్కడాన్ని పద్మశాలి జాతికే అవమానకరంగా భావిస్తున్నారు. ఇక ఎంత మాత్రం ఉపేక్షించేది లేదని ప్రకటిస్తున్నారు.

## రేపే శంఖారావం..

పద్మశాలి కుల బాంధవులంతా శంఖారావం పూరించేందుకు సిద్ధపడుతున్నారు. పద్మశాలీలకు రాజకీయ పదవుల్లో సముచిత స్థానం కోసం సెప్టెంబర్ 3న హైదరాబాద్ సరూర్ నరగ్ లోని కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రాంగణంలో ఉదయం 11 గంటలకు రాజకీయ శంఖారావం పూరించనున్నారు. ఈ శంఖారావానికి ఇంటికొకరు చొప్పున తరలి రావాలని ఇప్పటికే పిలుపునిచ్చారు. అన్ని మునిసిపాలిటీలు, మండలాల నుంచి వేలాదిగా తరలి వచ్చే పద్మశాలీల కోసం ప్రత్యేకంగా బస్సు సౌకర్యం కల్పించారు. రాష్ట్రం నలుమూలలనుంచి తరలి రానున్న పద్మశాలీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సకల సౌకర్యాలు కల్పిస్తున్నారు.

## స్ఫూర్తినిచ్చిన యుద్ధ భేరి..




గత నెల 13న జగిత్యాల జిల్లా కోరుట్లలో జరిగిన పద్మశాలి యుద్ధ భేరి స్ఫూర్తిగా పద్మశాలి శంఖారావం విజయవంతం చేసేందుకు కులస్తులంతా ఒక్కటవుతున్నారు. ఈ మేరకు భారీ వేదికను ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రం నలుమూలలనుంచి తరలి వచ్చే కుల బాంధవులకు తాగునీరు, భోజన సదుపాయాలను కూడా ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకుండా చూసుకుంటున్నారు. పద్మశాలీలకు రాజకీయ పార్టీలు చేస్తున్న మోసాన్ని ఎండగట్టేందుకు సిద్ధపడుతున్నారు. చేనేత వృత్తికి పూర్వ వైభవం రావాలంటే మనమంతా ఐక్యంగా ఉద్యమించాలని నిర్ణయించారు. శాసన సభ ఎన్నికల్లో గెలుపు, ఓటములను శాసించే స్థాయిలో పద్మశాలీలు ఉన్నప్పటికీ తగిన ప్రాధాన్యం కల్పించకపోవడంపై మండిపడుతున్నారు. పద్మశాలీల సంక్షేమానికి ప్రభుత్వం ఎలాంటి ప్రత్యేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## చేనేత దేశ వారసత్వ సంపద..

చేనేత అనేది దేశ వారసత్వ సంపద. దానిని కాపాడుకోవడానికి ఏ ప్రభుత్వాలు తగిన శ్రద్ధ చూపడంలేదు. బడ్జెట్ లో తగినన్ని నిధులు కేటాయించకపోగా కోత విధిస్తున్నారు. అదేమని ఆడగడానికి చట్ట సభలలో చేనేత వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు కరువయ్యారు. దాంతో వారి సమస్యలను చట్టసభల్లో వినిపించడానికి అవకాశం లేకుండా పోయింది. అటు పార్లమెంట్ లోగానీ, ఇటు శాసనసభలో గానీ చేనేత వర్గాలకు తగిన ప్రాతినిధ్యం లేని పరిస్థితి నెలకొంది. చట్ట సభలలో చేనేత గళం విప్పడానికి ఈ వర్గానికి రాజకీయ వారసత్వం కరువైంది.

## ఓటు బ్యాంకు రాజకీయాలు..

చేనేతకు ప్రభుత్వాల నుంచి సరైన ప్రోత్సాహంలేకపోవడంతో చేనేత పరిశ్రమ కుంటుపడిపోయింది. దాంతో మరో పని చేయడం తెలియని చేనేత కార్మికులు అప్పులపాలై, అధిక వడ్డీలు చెల్లించలేక, ఆత్మగౌరవం చంపుకోలేక ఆత్మహత్యలు చేసుకోవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. వారికి ఉపాధికి భద్రతలేదు. సమస్త మానవాళికి దుస్తులు అందించిన పద్మశాలీలు నేడు ఉపాధి కరువై పస్తులతో కాలం గడుపుతున్నారు. ఇతర కులాలతో పోల్చితే రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో పద్మశాలీల సంఖ్య చెప్పుకోదగిన స్థాయిలో ఉన్నప్పటికీ వారికి రాజకీయ అండదండలు లేక అట్టడుగు స్థానానికి దిగజారి పోతున్నారు.

## వాటా దక్కాలి..

పద్మశాలీలకు దక్కాల్సిన హక్కులు, వాటాలు కల్పించాలన్న డిమాండ్ రోజు రోజుకూ పెరిగిపోతుంది. ఎంతో ప్రాముఖ్యం కలిగిన పద్మశాలీలు నేడు పాలకుల నిరాదరణకు గురవుతున్నారు. అగ్గిపెట్టెలో పట్టేలా చీరను నేసిన నేతన్నలు నేడు ఆత్మహత్యలు చేసుకునే దౌర్భాగ్య స్థితిలో ఉన్నారు. మద్యంతరంగా తనువులు చాలిస్తున్న నేతన్నల కుటుంబాలను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. చిరు వ్యాపారాలతో వలస కూలీలుగా మారిన పద్మశాలీలు బలోపేతం కావాడంతోపాటు రానున్న ఎన్నికల్లో సత్తా చాటేందుకు పద్మశాలీలు ఒక్కటవుతున్నారు. మూడు ఎంపీ సీట్లు, 18 ఎమ్మెల్యేలు, మూడు చైర్మన్ సీట్లను కేటాయించాలని, అదేవిధంగా జడ్పీటీసీ, కౌన్సిలర్, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. జనాభా దామాషా ప్రకారం పద్మశాలీలకు తగిన గుర్తింపు లభించాలన్న లక్ష్యంతోనే సరూర్ నరగ్ లో నిర్వహించనున్న పద్మశాలి శంఖారావానికి అధిక సంఖ్యలో తరలి రావాలని నేతలు పిలుపునిస్తున్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**వరంగల్ వాయిస్, వరంగల్ :** చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ అమ్మవారిని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ దంపతులు శనివారం దర్శించుకున్నారు. వారికి ఆలయన ఈఓ కె.శేషుభారతి, ఆలయ ప్రధానార్చకుడు భద్రకాళి శేషు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. తొలుత ఆదిశంకరాచార్యులు, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ మహా మండపంలో ఎమ్మెల్యే దంపతులకు మహదాశీర్వచనం నిర్వహించి శేషవస్రాలు బహూకరించారు. అమ్మవారి ప్రసాదాలను అందజేశారు. అనంతరం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల ఆదాయపన్ను శాఖ కమిషనర్ బత్తుల బాలకృష్ణ దంపతులు, ప్రఖ్యాత సాహితీవెత్త అస్థకళ రాంమోహన్ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

# ఎర్రబెల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో..17న జాబ్ మేలా




**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ఎర్రబెల్లి ప్రదీప్ రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం దేశాయిపేటలోని ఒయాసిస్ పబ్లిక్ స్కూల్ లో సెప్టెంబర్ 17న జాబ్ మేలా నిర్వహించనున్నట్లు ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి వినీత్ రావు తెలిపారు. పట్టన ప్రాంత నిరుద్యోగ యువతకు అండగా నిలిచి వారి చెంతకు ఉద్యోగ అవకాశాలను చేర్చాలనే దృఢ సంకల్పంతో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఇందుకు సంబంధించిన పోస్టర్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ చేతులమీదుగా శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి వినీత్ రావు మాట్లాడుతూ.. 17న నిర్వహించనున్న జాబ్ మేళాలో సుమారు 50 కి పైగా కంపెనీలు పాల్గొంటాయన్నారు. జాబ్ మేళా కేంద్రానికి వచ్చే నిరుద్యోగ యువతీ యువకులు ఉద్యోగంతోనే తిరిగి వెళ్ళాలనేదే తమ కోరికన్నారు. ఈ కార్యక్రమంలో పలు కంపెనీలు హెచ్.ఆర్.లు, సాఫ్ట్ సొల్యూషన్స్ ప్రై.లి. ఫౌండర్ ఆడెపు వెంకటేష్, హెచ్.ఆర్.మేనేజర్ సుప్రియ, కాన్సెప్ట్ డిజైనర్ ప్రవీన, జూలూరు నైనేష్, కార్తిక్ గౌడ్, సలీం తదితరులు పాల్గొన్నారు.

# దళిత ద్రోహి పల్లా రాజేశ్వర్ రెడ్డి

## షర్టు విప్పి ముత్తిరెడ్డి నిరసన

**వరంగల్ వాయిస్, జనగామ :** జనగామ బీఆర్ఎస్‌లో వార్ ముదిరింది. పల్లా రాజేశ్వర్ రెడ్డిపై తాడోపేడో తేల్చుకునేందుకు సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి సిద్ధమయ్యారు. తన వర్గీయులపై కేసులు పెట్టించడాన్ని నిరసిస్తూ ముత్తిరెడ్డి వర్గం శనివారం పెద్ద ఎత్తున ఆందోళనకు దిగింది. పల్లాకు వ్యతిరేకంగా జనగామ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు ఆందోళన చేశారు. వారికి ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి సంఘీభావం తెలిపారు. దళిత ద్రోహి పల్లా రాజేశ్వర్ రెడ్డి.. గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. ఈ క్రమంలోనే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అర్ధ నగ్న ప్రదర్శన చేశారు. రోడ్డుపై తన షర్టు విప్పి నిరసనలో పాల్గొన్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి దళితులపై కేసులు పెట్టించడంపై మండిపడ్డారు. పల్లా రాజేశ్వర్ రెడ్డికి పుట్టగతులు ఉండవంటూ శాపనార్థాలు పెట్టారు.

# 9న లోక్ అదాలత్




ఈ నెల 9న జిల్లా కోర్టులో నిర్వహించనున్న లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకునేలా మహబూబాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు కృషి చేయాలని డీఎస్పీ తీర్థాల సత్యనారాయణ అధికారులకు సూచించారు.

–వరంగల్ వాయిస్, మహబూబాబాద్

# కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

## ఎమ్మెల్యే శంకర్ నాయక్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** కేసీఆర్ పాలనలో గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెంది వాటి రూపురేఖలు మారాయని మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ అన్నారు. మహబూబాబాద్ పట్టణంలోని 24వ వార్డులో రూ.7 లక్షలతో నిర్మించే పలు అభివృద్ధి పనులకు శంకర్ నాయక్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో అభివృద్ధి చేశానని తెలిపారు. సీఎం కేసీఆర్ ఇంకా ఎన్ని నిధులు ఇవ్వడానికైనా సిద్దంగా ఉన్నారని అన్నారు. భవిషత్ లో ఇంకా ఎంతో అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. బీఆర్ఎస్ యూత్ నాయకులు మార్నేని కిరణ్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

# రజాకార్ మూవీ పోస్టర్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, పరకాల :** స్వేచ్ఛా స్వాతంత్రం కోసం జరిగిన పోరాటంలో తెలంగాణ సాయుధ పోరాటానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. హనుమకొండ జిల్లా పరకాలలో జరిగిన పోరాటం చరిత్ర పుటల్లో స్థానం సంపాదించుకుంది. మరో జలియన్ వాలా బాగ్ పోరాటంగా చరిత్ర పుటల్లోనూ పరకాల పేరు తెచ్చుకుంది. అజ్ఞాతంలోకి వెళ్లిన నాయకుల పిలుపు మేరకు గ్రామాలలో నిజాం నిరంకుశ పాలన రజాకార్లు బెదిరించినా ప్రజలు త్రివర్ణ పతాకాలు ఎగురవేశారు. ఆ కార్యక్రమానికి 1947 సెప్టెంబర్ 2న అనేక గ్రామాల నుంచి వేలాది మంది తరలి వచ్చారు. ఆ తరలివచ్చిన ఉద్యమకారులను రజాకార్లు ఎక్కడికక్కడే హత్యలు చేసిన ఉదంతంపై సమర్ వీర్ క్రియేషన్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రజాకార్ మూవీ డైరెక్టర్ యాట సత్యనారాయణ, ప్రొడ్యూసర్ గూడూర్ నారాయణరెడ్డి, డీఓపీ కుశెందర్ రమేష్ రెడ్డి, మ్యూజిక్ డైరెక్టర్ బీమ్ సిసిరోలియా ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రజాకార్ మూవీ వాల్ పోస్టర్ ను పరకాల పట్టణంలోని అమర వీరుల మైదానంలో శనివారం పరకాల జర్నలిస్టు మిత్రులతో ఆవిష్కరించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో పరకాల పట్టణానికి చెందిన పలువురు పాల్గొని రజాకార్ మూవీ యూనిట్ చిత్ర బృందాన్ని అభినందించారు. పరకాలలో ఈ చిత్ర బృందం పోస్టర్ ఆవిష్కరించడం పట్ల పరకాల ప్రాంతం ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల తనిఖీ



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని పోలింగ్ కేంద్రాలను నడికూడ తహసీల్దార్ నాగరాజు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల ప్రత్యేక కార్యక్రమం ఈ నెల 2,3 తేదీల్లో ఉన్నందున బీఎల్వోలు ప్రతి పోలింగ్ కేంద్రాలలో తప్పకుండా హాజరుకావాలని ఆదేశించారు. సంబంధిత పోలింగ్ కేంద్రాలలో ఉదయం 10నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అందుబాటులో ఉండాలని, ప్రతి బీఎల్ఓ ఫారం 6, 6డి, 7, 8 మాన్యువల్ ఫామ్స్ కలిగి ఉండాలన్నారు. అక్టోబరు 1, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతను గుర్తించి వారికి ఓటు హక్కు కల్పించుటకుదరఖాస్తు ఫామ్స్ సాయంత్రం నాలుగు గంటల వరకు తహసీల్దార్ కార్యాలయంలోఅందజేయాలని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యం

## రవీంద్ర ఉత్తమ్ దళ్వి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ అబ్జర్వర్, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి రవీంద్ర ఉత్తమ్ దళ్వి హాజరయ్యారు. ముందుగా జన హృదయనేత సంక్షేమ పథకాల స్ఫూర్తి ప్రదాత ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన సేవలను కొనియాడారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 4 నుంచి చేపట్టనున్న హనుమకొండ సంకల్ప యాత్ర పోస్టర్ ను ఏఐసీసీ అబ్జర్వర్, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి రవీంద్ర ఉత్తమ్ దళ్వి ప్రారంభించారు. అనంతరం ఏఐసీసీ అబ్జర్వర్, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి రవీంద్ర ఉత్తమ్ దళ్వి మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు లోపాయి కారి ఒప్పందంతో ప్రజలను మభ్యపెడుతూ ఉద్యమాలు చేస్తున్నట్టు నటిస్తూ తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాలల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందన్నారు. బీజేపీ అసమర్ధ పాలనతో దేశంలో పేదరికం పెరిగిందన్నారు. రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి కార్యకర్త, వారి జెండా అజెండా కాంగ్రెస్ పార్టీని గెలిపించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో



టీపీసీసీ ఉపాధ్యక్షురాలు బంద్రు శోభారాణి, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయ కర్త డాక్టర్ రియాజ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు దొమ్మాటి సాంబయ్య, కూచన రవళి, టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, ఈవీ శ్రీనివాస్ రావు, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా కాంగ్రెస్ చైర్మన్ బంక సరళ, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మిర్జా అజీజుల్లా బేగ్, జిల్లా ఎస్సీ డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ పి.రామకృష్ణ, జిల్లా ఓబీసీ డిపార్టుమెంటు చైర్మన్ బొమ్మతి విక్రం, జిల్లా ఐఎన్ టీయూసీ చైర్మన్ కూర వెంకట్, జిల్లా ఆల్ ఇండియా అన్ ఎంప్లాయ్ వర్కర్స్ కమిటీ అధ్యక్షురాలు గుంటి స్వప్న, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అలువాల కార్తీక్, జిల్లా ఎన్ ఎస్ యూఐ అధ్యక్షుడు పల్లకొండ సతీష్, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముస్తాక్ నేహాల్, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ కేతిడి దీపక్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, అంబేద్కర్ రాజు, సీనియర్ నాయకులు పులి రాజు, బిన్నీ లక్ష్మణ్, బొజ్జ సమ్మయ్య యాదవ్, బిన్నీ లక్ష్మణ్, మొహమ్మద్ అంకుష్, తౌటం రవీందర్, నల్ల సత్యనారయణ, పల్లె రాహుల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమాల పురిటిగడ్డ పరకాల

## అమరవీరులకు నివాళులర్పించిన బీజేపీ నాయకులు

**వరంగల్ వాయిస్, పరకాల :** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పరకాల పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మొదట పట్టణంలోని అమరవీరుల మైదానంలో బలిదానాలు చేసిన అమరవీరులకు నివాళులు అర్పించారు. తదనంతరం మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, బీజేపీ కాంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి మాట్లాడుతూ పరకాల ప్రాంతంలో మరో జలియన్ వాలా బాగ్ పోరాటంగా చరిత్ర పుటల్లోనూ పరకాల పేరు తెచ్చుకుందని, అజ్ఞాతంలోకి వెళ్లిన నాయకుల పిలుపు మేరకు గ్రామాలలో నిజాం నిరంకుశ పాలన రజాకార్లకు ఎదిరించి ప్రజలు త్రివర్ణ పతాకాలు ఎగురవేశారు. ఆ కార్యక్రమానికి 1947 సెప్టెంబర్ 2న అనేక గ్రామాల నుంచి వేలాది మంది తరలి వచ్చారు. పరకాలకు సుమారు ఐదు కిలోమీటర్ల పొడవు ఊరేగింపు సాగింది. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్ లో కలపాలి అంటూ నినాదాలు చేశారు. వందేమాతరం అంటూ జాతీయ జెండా పట్టుకొని ర్యాలీ కొనసాగింది. అదే సమయంలో రజాకార్లు పట్ట రాని కోపాన్ని చూపి మొగుళ్లపల్లి మండలం రంగాపురం గ్రామానికి చెందిన వారిని చెట్టుకు కట్టేసి దారుణంగా చంపారు. ఆ సమయంలో తెలంగాణ సాయుధ పోరాట వీరులు పరకాల పక్కన ఉన్న చెన్నకేశవస్వామి ఆలయం పక్కన ఉన్న చంద్రగిరి గుట్ట



దగ్గర సాయుధ పోరాటం జరిపారు. ఇలాంటి ఉద్యమ చరిత్ర కలిగిన పరకాలను నేడు జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయకపోవడం ఒక బాధాకరణ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, కాచం గురుప్రసాద్, గుజ్జ సత్యనారాయణ రావు, రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్, జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పీ జయంత్ లాల్, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడు బాసాని సోమరాజు, బీజేవైఎం అధికార ప్రతినిధి కట్టగాని శ్రీకాంత్, పట్టణ ప్రధాన కార్యదర్శులు గాజుల నిరంజన్, కుక్కల విజయ్, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షుడు ఆకుల రాంబాబు, సీనియర్ నాయకులు దుబాసి వెంకటస్వామి, చందుపట్ల చిన్న జంగారెడ్డి, మారేడు కొండ భాస్కరాచారి, నాగలి రంజిత్, సుమంత్, మెంతుల సురేష్, కొడపాక సాయి, రాజేశ్వరరావు, బొచ్చు వరప్రసాద్, బండారి కృష్ణ, బలభద్ర రాజు, ఆర్పీ సంగీత, కానుగుల గోపి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామా రాజేష్ ఖన్నా

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఎన్ హెచ్ఎం స్కీంలో కాంట్రాక్టు అండ్ ఔట్ సోర్సింగ్ అల్ క్యాడర్స్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ఎన్ హెచ్ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామా రాజేష్ ఖన్నా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, ఎన్నికల హామీని అమలు చేయాలని నేషనల్ హెల్త్ మిషన్ స్కీంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులందరిని శ్రమదోపిడికి గురిచేస్తున్నారని, వీరందరినీ బేషరతుగా ఎలాంటి షరతులు లేకుండా రెగ్యూలర్ చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏకశిలా పార్క్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కేసీఆర్ కాంట్రాక్టు కార్మికులందరినీ రెగ్యూలర్ చేస్తానని చెప్పి దశాబ్ద కాలం పూర్తవుతున్న ఒక్క ఉద్యోగిని కూడా పర్మినెంట్ చేయలేదన్నారు. సుమారుగా 15,000మంది ఉద్యోగులు గత 20సంవత్సరాలు నుంచి పనిచేస్తూ చాలీచాలని, వేతనాలు తీసుకుంటూ పేద బడుగు బలహీన వర్గాలకు వైద్యం అందించడంలో వారి ప్రాణాలను కాపాడడంలో అత్యంత కీలక పాత్ర




పోషిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పినట్టు ఎన్ హెచ్ఎం స్కీంలో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ ఎలాంటి షరతులు లేకుండా రెగ్యూలర్ చేయాలని, అప్పటివరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, హెల్త్ ఇన్సూరెన్స్ పది లక్షలు కల్పించాలని మరణించిన వారికి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర నాయకులు జి.సరిత, ఏ.సుజాత, మంజుల, ప్రవీణ్, నూకల అంజయ్య, సంతోష్, జ్యోతి, వేంకేటేశ్వర్లు, ఉష ప్రియా, శ్రీనివాస్ బాబు, ఓ.సందీప్ కుమార్, స్వప్న, అభిషేక్, రామనాథం, కొర్నాల్, ప్రభాకర్, మాధవ్ రావు, విజయ్ నాయక్, వి.రాజేష్ పాల్గొన్నారు.

# జనహృదయ నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** జనహృదయ నేత, పేద ప్రజల పెన్నిధి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా చెన్నారావు పేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో వర్ధంతిని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్ మాట్లాడుతూ ఆయన పాలన రామరాజ్యం తలపించేనని, పేదల కోసం చివరి శ్వాస వరకు పరితపించిన నాయకుడు వైఎస్ రాజశేఖరరెడ్డి అని, సంక్షేమమే ప్రధాన ఎజెండాగా కార్యకర్తలే సైనికులుగా, కాంగ్రెస్ పార్టీయే ప్రాణంగా పని చేసిన గొప్ప నాయకుడు వైఎస్ అని కొనియాడారు. సంక్షేమ పథకాల రారాజు, అలుపెరుగని పథకాల నిర్మాత, ప్రజా సంక్షేమమే శ్వాసగా పాలన సాగించారని అన్నారు. ముచ్చటైన పంచెకట్టుతో నిలువెత్తు తెలుగుదనంతో ఎన్నటికీ మరుపురాని నాయకుడు ఆ మహానేత వైయస్ఆర్ ప్రజల గుండెల్లో కొలువయ్యారని అన్నారు. చెదిరిపోని చిరునవ్వు ఆయన సొంతమని, పరిపాలనలో ఆయనది ఒక నవ శకమన్నరు. ఉమ్మడి రాష్ట్రంలో మేటి నాయకుడు ప్రజాబంధావుడు మరుపురాని మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నన్నెబొయిన రమేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సర్పంచ్ తప్పేట రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పలాటి రమేష్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భూక్య బాస్కర్, మాజీ ఎంపీటీసీ ఆవుల రాములు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు వట్టే తిరుపతి రెడ్డి, నర్సు నాయక్, పులిశెరు రాజేందర్, బాలు నాయక్, ప్రభాకర్, నాయకులు బొంత సారయ్య, చిట్టె లింగయ్య, చెవ్వ వెంకన్న, తోట రాము, సారయ్య, శ్రీనివాస్ రెడ్డీ, బాణోత్ వీరన్న నాయక్, కూస సుదర్శన్, పెండ్లి రాజేందర్, భూక్య సురేష్, విజేందర్ రెడ్డి, మెంతుల రమేశ్, చేవ్వా సంపత్, హంస భద్రయ్య, జెపా రెడ్డి, వీరేందర్ నాథ్, వీరస్వామి, లక్క రాజు, విజేందర్, శ్రీను, మరాఠీ రవి, భద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు నమోదుకు దరఖాస్తులు



**వరంగల్ వాయిస్, పరకాల :** కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నేడు, రేపు పోలింగ్ బూత్ ల వద్ద కొత్త ఓటరు నమోదు ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తున్న నేపథ్యంలో శనివారం పరకాల నియోజకవర్గ పరకాల పట్టణం 42వ బూత్ లో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో 18 సంవత్సరాలు నిండిన యువత 42వ బూత్ బీఎల్ఓ బతుకమ్మకు కొత్త ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకున్నారు. కార్యక్రమంలో పట్టణ ప్రధానకార్యదర్శి కుక్కల విజయ్, బీజేపీ నాయకుడు ముత్యాల దేవేందర్ పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌కు ఘన నివాళి



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన మహనీయుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. పేద ప్రజల కోసం ఉచిత ఆరోగ్య శ్రీ పథకం రైతుల కోసం విద్యుత్ బకాయిల మాఫీ ఉచిత విద్యుత్తు విత్తన సబ్సిడీ రైతు రుణమాఫీ లాంటి పథకాలను నిరుపేద విద్యార్థులు కార్పొరేట్ కాలేజీలో చదువుకోవడానికి ఫీజు రీయింబర్స్ మెంట్ వంటి అనేక పథకాలను సృష్టించిన సృష్టికర్త రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు మారేపల్లి కట్టయ్య, ప్రధాన కార్యదర్శులు చిందం రవి, మారపల్లి రవీందర్, రఫీ, నాయకులు సదానందం, ప్రపంచ రెడ్డి, రాజేందర్, మార్కండేయ, రాజు, కొమ్ముల విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ ఆశయాలను కొనసాగించాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** కొండా దంపతులు ఆదేశానుసారం వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని వెంకట్రామ జంక్షన్ లో 27వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోగులగని రంజిత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ విచ్చేసి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో డాక్టర్ వైయస్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జన రంజక పాలన చేశారని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం కోసం పాదయాత్ర చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో తేవడానికి విశేష కృషి చేశారని అన్నారు. పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చి కాంగ్రెస్ పార్టీని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రెండోసారి అధికారం తేవడానికి తీవ్రంగా కృషి చేశారని తెలిపారు. డాక్టర్ వైఎస్ఆర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకుపోయి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సందెల లాజర్, జంగం ప్రభాకర్, ఎర్రం కమల్, పోలెపాక విశాల్ బాబు, కొండమీది సదానందం, కొగిలా యాకూబ్, మిట్టపల్లి శంకర్, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు జంగం రజిత, గూడా శారద, దేవసాని కీర్తి, ఎండీ నయీమ్, ఇనుముల విజయ, జహీరా బీ, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ధర్మసాగర్‌లో..



**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** స్వర్గీయ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా ధర్మసాగర్ మండల వైస్సార్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో ధర్మపురం గ్రామంలో వైఎస్ ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అన్నదాన చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్ తెలంగాణ నియోజక వర్గ కోఆర్డినేటర్ సంఘాల యిర్మీయా, వైఎస్ఆర్ తెలంగాణా పార్టీ మండల అధ్యక్షుడు టేకుమట్ల విష్ణు, మండల నాయకులు కొలిపాక అనిల్, నంగునూరు రాజు, బండి కుమారస్వామి, చింతల రాజు, కళ్లెపు రాజు, మేకల నగేష్ యాదవ్, స్థానిక ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ లేని లోటు తీర్చలేనిది



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలో దివంగత నేత, ప్రజా బంధు, ఆరోగ్య ప్రదాత డా.వైఎస్ ఆర్ వర్ధంతి మైనార్టీ నాయకుడు మహ్మద్ అయూబ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ విచ్చేసి వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాలులు అర్పించారు. ఈ సందర్బంగా వారు వైఎస్ సంక్షేమ కార్యక్రమాలను గుర్తుచేస్తూ వారి అశమ సాధనకు పాటుపడతామని స్వర్ణ తెలపారు. జన్ను రవి మాట్లాడుతూ వైఎస్ఆర్ లేని లోటు ఎవరు తీర్చలేనిదని, అయన పాలన రాష్టంలో సువర్ణ పాలన సాగిందన్నారు. అన్ని వర్గాలతో పాటు బీసీలకు పెద్దపిట వేసిన ఘనత వైఎస్ఆర్ దేనని కరాటే ప్రభకర్ అన్నారు. మహ్మద్ అయూబ్ మాట్లాడుతూ మైనార్టీ గురుకులాలు, అరోగ్యశ్రీ , మైనార్టీ రిజర్వేషన్ కల్పించిన మహ నాయకుడు వైఎస్ఆర్ అని అన్నారు. కార్యక్రమంలో దాసి రాందేవ్, వేలుగు సాంబేశం, గిన్నరం రాజు, వేణు, తజమ్ముల్, దినేశ్, సుధాకర్, కిన్నెర రవి, దిడ్డి శీను, మల్లేశం, ఇనాయత్ మౌలానా, షేక్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య శ్రీ రూపకర్త వైఎస్ఆర్



**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి ఘన నివాళులర్పించారు. పరకాల మాజీ ఎంపీపీ ఒంటేరు రాంమూర్తి, డీసీసీ చేనేత సెల్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాసరి భిక్షపతి, మల్లక్కపేట మాజీ సర్పంచ్ అల్లం రఘు నారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొమ్మ కంటి చంద్రమౌళి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు మంద నాగరాజు, ధావు పరమేశ్వర్, గూడెల్లి సదన్ కుమార్, మాచవేన అజయ్, కట్టగాని రాకేష్, మడికొండ చంగల్, జిల్లెల్ల రజినీ కాంత్, బొమ్మకంటి రాజ్ కుమార్ కేతపాక రాజయ్య, అర్షం సుధాకర్ వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని కౌకొండ గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మాలవల్లి సంతోష్ (చార్లెస్)గుండెపోటుతో శుక్రవారం మరణించగా ఆ కుటుంబానికి మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు రూ.10,000 ఆర్థిక సహాయాన్ని పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి చేతుల మీదుగా శనివారం అందజేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మంద నాగరాజు, గూడెల్లి సదన్ ,మాచవెన అజయ్, కట్ట గాని రాకేష్, కౌకొండ గ్రామ పార్టీ నాయకులు సదానందం, మేకల కుమారస్వామి, చుక్క ప్రవీణ్, మేకల చిరంజీవి, మంద కరుణాకర్, చుక్క కుమార్, కార్తికేయ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాల పరిశీలన



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలను ఈఆర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, ఏఆర్ ఈఓ తహసీల్దార్ ఇక్బాల్ పరిశీలించారు. శనివారం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా వరంగల్ తూర్పు అసెంబ్లీ నియోజక వర్గం పోచమ్మ మైదానంలోని ఎస్ ఆర్ జూనియర్ కళాశాల పోలింగ్ కేంద్ర నెంబర్లు 33, 34, 35 , ఇస్లామియా స్కూల్ 72, 73, లర్నర్స్ ల్యాండ్ పాఠశాల 70, 71 పోలింగ్ కేంద్రాలను 106వరంగల్ తూర్పు ఈ ఆర్ఓ, జీడబ్ల్యుఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా పరిశీలించి తప్పులు లేని ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21న విడుదల చేసిన ఓటరు ముసాయిదా జాబితాతో శని, ఆదివారం ప్రతి వార్డులోను పోలింగ్ స్టేషన్ వద్ద బీఎల్వోలు సిద్ధంగా ఉంటారని అన్నారు. ఓటర్ లిస్టులో తమ పేర్లను చెక్ చేసుకోవాలని తమ పేర్లు లేకపోతే కొత్త ఓటర్ల నమోదు కోసం బీఎల్ఓకు అక్కడే ఫారం-6 నింపి దరఖాస్తు అందజేయాలని అన్నారు. మార్పులు చేర్పులు ఉంటే ఫామ్ 8తీసుకుని దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మరణించిన వారి పేర్లను తొలగించడానికి, ఫామ్ 7ఉపయోగించాలని అన్నారు. ఓటర్ గుర్తింపు కార్డు పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా హోమ్ డెలివరీ అవుతుందని తెలిపారు. ఏఈఆర్వోలు, బీఎల్ఓ సూపర్ వైజర్లు అందుబాటులో ఉంటారని అన్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో యువతలో చైతన్యం నింపేందుకు భారత ఎన్నికల సంఘం అనేక ప్రత్యేకకార్యక్రమాలు చేపడుతుందని పేర్కొన్నారు. ఈసీఐ, ఆన్ లైన్ లోనే దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించిందని, ఓటర్ హెల్ప్ లైన్ మొబైల్ యాప్ లో లేదా VOTERS. ECI. GOV. IN వెబ్ సైట్ లో కొత్త ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. భారత ప్రభుత్వం ఎన్నికల సంఘం నేడు, ఆదివారం నాడు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వీటిని సద్వినియోగం చేసుకోని అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఆర్ వో ఇక్బాల్, బీఎల్ఓలు, సూపర్ వైజర్లు, ఎన్నికల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు నమోదుతో ఎన్నో ఉపయోగాలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నేడు, రేపు రాష్ట్ర ఎన్నికల కమిషన్ నూతనంగా ఓటు నమోదు, తప్పు ఒప్పుల సవరణ, అడ్రస్ మార్పులకు అవకాశం కల్పిస్తున్నందును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి కోరారు. పోలింగ్ స్టేషన్ల వద్ద బీఎల్ వోలను ఓట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆదివారం చివరి అవకాశమని, ఓటు నమోదు వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఆయన తెలిపారు.

## ఆలయంలో అగ్నిప్రమాదం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఉర్సు బొడ్రాయి శ్రీ శివాంజనేయ స్వామి ఆలయంలో శనివారం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో భక్తులు వెలిగించిన దీపాలు ప్రమాదవశాత్తు మంటలు అంటుకోవడంతో అగ్ని ప్రమాదం జరిగింది. విద్యుత్ మీటరు, రేకుల షెడ్డు కాలిపోయాయి. వెంటనే స్థానికులు, భక్తులు అప్రమత్తమై మంటలు ఆర్పారు. మట్టెవాడ ఫైర్ స్టేషన్ సిబ్బంది వచ్చేసి పూర్తి స్థాయిలో మంటలు అదుపులోకి తెచ్చారు. 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి సంఘటనా స్థలానికి వచ్చి పరిశీలించారు. దేవాలయం ప్రహరీ గోడ పూర్తిగా దెబ్బ తింది. కొత్తగా గోడ నిర్మాణం పనులు చేయిస్తామన్నారు. అగ్ని ప్రమాదంలో సుమారు రూ. 50వేలకు పైగా నష్టం వాటిల్లిందని ఆలయ పూజారి వెలిదే అనంత మూర్తి శర్మ వెలిదే సునీల్ శర్మ తెలియజేశారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ నాయకులు



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని రాయపర్తి గ్రామ బీఆర్ఎస్ గ్రామ కమిటీ మాజీ అధ్యక్షుడు కోరే శ్రీనివాస్ రెడ్డి కుమారుడు శ్రీకాంత్ రెడ్డి, మానసల వివాహ వేడుక ఎర్రగట్టు గుట్ట దేవస్థానంలో గల ఫంక్షన్ హాల్ లో జరుగగా ఈ కార్యక్రమానికి నడికూడ మండల బీఆర్ఎస్ నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారిలో నడికూడ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి(చందు), నడికూడ మండల సమన్వయ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నందికొండ జయపాల్ రెడ్డి, దళిత బంధు మండల కోఆర్డినేటర్ కోడెపాక కరుణాకర్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి సూరబు శ్రీకాంత్, నడికూడ మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రాసమల్ల మల్లికార్జున్, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు దురిశెట్టి వెంకటేష్, పులిగిల్ల గ్రామ యూత్ అధ్యక్షుడు కోడెపాక నరేష్ ఉన్నారు.

## నూతన తహసీల్దార్‌ను కలిసిన వరికెల కిషన్ రావు



**వరంగల్ వాయిస్, నడికూడ :** నడికూడ మండలానికి నూతనంగా వచ్చిన తహసీల్దార్ నాగరాజును తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వరికెల కిషన్ రావు, ఆరే సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు లోకేటి నగేష్ లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కిషన్ రావు తహసీల్దార్ తో నడికూడ మండల రైతుల్లో కొంతమంది తమ భూములకు పట్టా పాస్ బుక్ రాలేదని, వారికి సత్వర న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు. దానిపై తహసీల్దార్ సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు.

## పోలింగ్ కేంద్రం సందర్శన



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ ఎల్ బీ నగర్ లోని చారుబౌళి పాఠశాల వద్ద ఉన్న బీఎల్ఓ కేంద్రాలను రెవెన్యూ అధికారులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఓటరు నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఎస్ఓ వెంకటేశ్వర్లు, రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ ప్రణీత్ మనోజ్, కిరణ్, అంగన్వాడీ టీచర్ కళ్యాణి పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే చల్లా, ఎమ్మెల్సీ పోచంపల్లి



**వరంగల్ వాయిస్, నడికూడ :** వరికోల్ గ్రామ సర్పంచ్ సాధు నిర్మల సమ్మిరెడ్డి కుమారుడు రాజశేఖర్ రెడ్డి-శృతిల వివాహ వేడుక హనుమకొండ వడ్డేపల్లిలోని పొద్దుటూరి జువెల్ గార్డెన్స్ లో జరుగగా ఈ కార్యక్రమానికి పరకాల శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ మాజీ చైర్మన్ లింగంపల్లి కిషన్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో నడికూడ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి(చందు), ఎంపీపీ మచ్చ అనసూర్యరవీందర్, జడ్పీటీసీ కోడెపాక సుమలత కరుణాకర్, వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి, నడికూడ మండల సమన్వయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధిష్టాన నిర్ణయమే శిరోధార్యం

**పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడమే లక్ష్యం**

**టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి**



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా ఆ నిర్ణయమే మాకు శిరోధార్యం అని, పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే నా లక్ష్యమని టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ డాక్టర్ ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. శనివారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డాక్టర్ ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి నియోజకవర్గంలో గెలిచి మంత్రిగా ఉన్నప్పటికీ పాలకుర్తి గడ్డకు, ప్రజలకు చేసిన సేవ ఏమీ లేదన్నారు. అభివృద్ధి జరిగిందని కల్లబొల్లి మాటలు చెబుతూ కాలయాపన చేయడమే తప్ప చేసిన పని శూన్యమని, మంత్రి ఎర్రబెల్లి వల్ల పాలకుర్తికి ఒరిగిందేమీ లేదని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు తెలంగాణ రైతులపై ఉన్నది నిజమైన ప్రేమే అయితే రైతుబంధు ఇవ్వడమే కాకుండా, రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ, ఎరువులు, విత్తనాలు సబ్సిడీ పై అందజేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సవాలు విసిరారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయింది విద్యార్థులు, ఉద్యమకారులేనని, ఆ ఉద్యమంలో కేసీఆర్ కుటుంబంలో ఎవరైనా అసువులు బాసారా అని ప్రశ్నించారు. 60ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షకు ఊపిరి పోస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. ఆనాడు తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్పటి టీఆర్ఎస్ పార్టీని విలీనం చేస్తానని నమ్మబలికి, తెలంగాణ రాష్ట్రానికి దళితున్నే ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి, ముఖ్యమంత్రి పదవిపై వ్యామోహంతో కేసీఆర్ గద్దెనెక్కారన్నారు. దళితులను నట్టేట ముంచిన నమ్మకద్రోహి కేసీఆర్ అని విమర్శించారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కోసం 12మంది ఆశావహులు గాంధీభవన్లో దరఖాస్తు చేసుకున్నారని, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎవరికి అవకాశం కల్పించిన మిగతా అందరం సమిష్టిగా కలిసి పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయడమే మా లక్ష్యం అని తెలిపారు. గత సంవత్సర కాలం నుంచి పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని, కార్యకర్తలను సమన్వయ పరుస్తూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు సాగుతున్నానని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నాకే అవకాశం ఇస్తామని స్పష్టమైన హామీ ఇచ్చిందని తెలిపారు. రాబోవు ఎన్నికలలో శాసనసభ్యుడిగా అవకాశం కల్పిస్తే పాలకుర్తి ప్రజలు ఇప్పటివరకు ఎన్నడూ చూడని అభివృద్ధి చేసి చూపిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రదీప్ రెడ్డి, పాలకుర్తి మాజీ ఎంపీపీ గద్దం యాకసోమయ్య, సలీం, మహేందర్ రెడ్డి, రవి, యూత్ లీడర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహా నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి

## మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, అపర భగీరథుడు, పేద ప్రజల ఆశాజ్యోతి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మహబూబాబాద్ జిల్లాలో కేంద్రంలో గల వైఎస్సార్ విగ్రహానికి కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బలరాం నాయక్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వ నిరంకుశ పాలనను వ్యతిరేకిస్తూ రాష్ట్రమంతా పాదయాత్ర చేసి ప్రజా సమస్యలను ముఖ్యంగా రైతుల కష్టాలను చూసి చలించిపోయి ప్రభుత్వం ఏర్పడ్డాక రైతుల కష్టాలను తీరుస్తానని మాట ఇచ్చి, ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఆదర్శవంతమైన గొప్ప నాయకుడు వైఎస్సార్ అన్నారు. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేదలకు విద్యా వైద్యం అందాలనే ఉద్దేశంతో ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్యాన్ని అందించారని తెలిపారు. నిరుపేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలని ఫీజు రీయింబర్స్ మెంట్ ఇస్తూ మంచి చదువులు చదువుకునేలా ఏర్పాటు చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఇవే కాకుండా ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన వైఎస్సార్ రెండు రాష్ట్రాల ప్రజల మనసులలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. వైఎస్సార్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా బలరాం నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నెం శ్రీకాంత్ రెడ్డి, అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గణపురపు అంజయ్య, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నునావత్ రాధా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట వెంకన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వంశీ నాయక్, ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షుడు రియాజన్ సారీ, మాజీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ నాయక్, ఎస్ఎస్ఎల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తిప్పర్తి శ్రీధర్, ఎస్సీ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ తూల ప్రణయ్ జవహర్, బాల్ మంచ్ జిల్లా చైర్మన్ పిట్టల నవీన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు నీరుటి లక్ష్మీనారాయణ, నర్సింగ శ్రీనివాస్, నెల్లికుదురు మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు పూర్ణచందర్, మండల నాయకులు నర్సింగ శ్రీనివాస్ యాదవ్, ఎండీ హరుణ్ రాజవర్ధన్ రెడ్డి, రాంశెట్ట సూర్నేని రాము, వీరేందర్, భూక్యా శ్రీనివాస్, యాకూబ్ పాషా, మహిళ కాంగ్రెస్ నాయకులు విజయలక్ష్మి, విజయ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామ్ కుమార్ దుగ్గి, యూత్ కాంగ్రెస్ నాయకులు రామరాజు ఉపేందర్, షేక్ సలీం, పటేల్, విక్రమ్, పింద్రాల రామదాసు, అజారుద్దీన్ హుస్సేన్, సురేష్ రెడీ నాయక్ పాల్గొన్నారు.

# ఓటర్లు తమ ఓటు హక్కును నిర్ధారించుకోవాలి

## కలెక్టర్ కె.శశాంక



వరంగల్ వాయిస్, కురవి : ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వచ్చి తమకు ఓటు హక్కు ఉన్నదా లేదా అన్నది నివేదికలో ప్రత్యక్షంగా పరిశీలించి నిర్ధారించుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. శనివారం ఓటర్ జాబితా ప్రచార కార్యక్రమంలో చేపట్టిన ప్రత్యేక క్యాంపు పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించేందుకు కురవి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ పోలింగ్ కేంద్రంలో ఓటు నమోదు కార్యక్రమాన్ని ఆకస్మికంగా సందర్శించి నిర్వహణ తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల ఓటర్లు, మృతుల ఓటర్లు, 80ఏళ్లు దాటిన ఓటర్లపై దృష్టి పెట్టాలన్నారు. వచ్చిన ప్రతి ఒక్కరితో ఓటు హక్కు ఉన్నదా లేదా ఓటర్ జాబితాలో పరిశీలించుకోవాలని తెలియజెప్పాలన్నారు. దరఖాస్తు ఫారంలో స్వీకరించడంతోనే ఈ యాప్ లో నమోదు చేయడం నేర్చుకోవాలన్నారు. ఇంటింటికి సర్వే చేపట్టాలన్నారు. వారంలోగా పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. దివ్యాంగుల ఓటర్లు మార్కింగ్ చేయాలని సరిచూసుకునేందుకు, నిర్ధారణ చేసుకునేందుకు దివ్యాంగుల పెన్షనర్ల నివేదిక పరిశీలించుకోవాలన్నారు. సంబంధిత పోలింగ్ కేంద్రంలో 18సంవత్సరాల యువ ఓటర్లు 30మంది ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని నమోదైన 15ఓటర్ల నివేదికను పరిశీలించి మిగతా 15ఓటర్ల నమోదుకు కూడా కృషి చేయాలన్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ అనిల్, డిటీ రఫీ, రెవెన్యూ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు ఎమ్మెల్యే అరూరి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** దేశంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ వరంగల్ 3, 14వ డివిజన్లకు చెందిన 31మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.31లక్షల 03వేల 596 ఆరుగురు ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు రూ.2లక్షల 78వేల విలువగల చెక్కులను ఎమ్మెల్యే అరూరి రమేష్ లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయంతో ఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లిల భారం తగ్గిందని తెలిపారు. ఆడపిల్లల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బంది పడవద్దనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షురాలు ఎల్లావుల లలిత యాదవ్, కార్పొరేటర్లు జన్ను శిభారాణి-అనిల్ , తూర్పాటి సులోచన-సారయ్య, డివిజన్ ప్రెసిడెంట్ రాజు , నరసింహ,రైతు బందు మండల అద్యక్షులు శ్రీనివాస్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ జన్మదినం సందర్భంగా హెల్మెట్ల పంపిణీ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** పోచమ్మ మైదాన్ సెంటర్ లో వరంగల్ జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో శనివారం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ 52వ జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ చేసి అరటి పండ్లు పంపిణీ, ఉచితంగా 100 మందికి హెల్మెట్లను పంపిణీ చేయడం జరిగింది. హెల్మెట్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ ట్రాఫిక్ ఎస్ఐ బిల్లా శ్రావణ్ కుమార్ హాజరై వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు గోల్ల రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఎంతో మంది హెల్మెట్ ధరించకుండా రోడ్డు ప్రమాదంలో మరణిస్తున్నారు. రోడ్డు ప్రమాదాలలో మరణాలను తగ్గించడం కోసం 100మందికి ఉచితంగా హెల్మెట్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా నాయకులు గడ్డం రాకేష్ మాట్లాడుతూ యువత హెల్మెట్ ధరించి ప్రమాదాలకు గురి కాకుండా ఉండాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ముక్కా అభిలాష్ , రామంచ దినేష్ , కొల్లూరి అనుదీప్ , పెరుమాండ్ల దయాకర్ , గొపు నవీన్ , మేకల ప్రసన్నకుమార్, పస్కుల శివాజీ, అజయ్, ఆన్సర్, ఆసిఫ్, కుమార్, అరుణ్, సిద్దార్థ, ప్రవీణ్, శివ, జనసైనికులు, బ్లడ్ డోనర్, బ్లడ్ మోటివేటర్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల ప్రారంభం



**వరంగల్ వాయిస్, పరకాల :** సంగెం మండలం ఎల్గూరు రంగంపేట గ్రామంలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శనివారం అధికారులతో కలిసి పర్యటించారు. పర్యటనలో భాగంగా గ్రామంలో రూ.82లక్షలతో గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్మశాన వాటిక, పల్లె ప్రకృతి వనం, సీసీ రోడ్లు ప్రారంభం, రూ.40లక్షలతో నూతన గ్రామపంచాయతీ, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర భవనాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అకాల వర్షాలకు పంట నష్టపోయిన 663మంది రైతులకు గాను రూ. 70లక్షల 70వేల 750 విలువైన చెక్కులు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతుబందు కన్వీనర్లు, రైతులు, ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తా

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు




**వరంగల్ వాయిస్, పాలకుర్తి :** మండలంలోని వల్మీడీలో ఈ నెల 4న సీఎం కేసీఆర్, చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయ పున:ప్రతిష్ఠాపన ప్రారంభోత్సవం సందర్భంగా విగ్రహాల పునః ప్రతిష్టాత్మక కార్యక్రమంలో భాగంగా గుడి ఆలయంలో ప్రతిష్ఠించే సీతారామచంద్ర స్వాముల వెండి విగ్రహాలు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలతో జైపూర్ లో స్వచ్ఛమైన వెండితో తయారు చేయించిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి విగ్రహాలను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు శనివారం హైదరాబాదులోని నివాసంలో బీఆర్ఎస్ పార్టీ దేవరుప్పుల మండల ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో దేవరుప్పుల బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, సామాజికవేత్త,బబ్బూరి రమా-శ్రీకాంత్ గౌడ్ దంపతులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి సహాయ సహకారం అందించి భక్తి భావంతో ముందుకెళ్తు సీతారామచంద్రస్వామి వెండి విగ్రహాలను బహుకరించిన బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ పై ఆ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, మాజీ ఎంపీపీ కొల్లూరి సోమన్న, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు నల్ల ఉమేష్, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ కారుపోతుల భిక్షపతి గౌడ్, జిల్లా యువజన నాయకుడు కోతి ప్రవీణ్, పెద్దమడూరు గ్రామ పార్టీ ఇంచార్జి తీగల సత్తయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి రాములు, గ్రామ ఉపసర్పంచ్ మానుపాటి వెంకటేష్, గ్రామ పురోహితుడు మోటకొండూరు శ్రీనివాస్ శర్మ, ఆదర్శ యువ మండల అధ్యక్షుడు చంద్రగిరి సంపత్, మాజీ అధ్యక్షులు నాయకపు శేఖర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, యువసేన నాయకులు గోరిపెల్లి సంపత్ రెడ్డి, నాయకపు శ్రీనివాస్, జోగు శ్రీశైలం, మానుపాటి ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## 29వ సారి బైరి వంశీకృష్ణ రక్తదానం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జి బైరి వంశీ కృష్ణ శనివారం హనుమకొండలోని ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో 29వ సారి రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అన్ని దానాల కంటే రక్తదానం గొప్పదని, ఆపత్కాలంలో మనిషికి రక్తం సంజీవిని లాంటిదని తెలియజేశారు.





# పవన్ కళ్యాణ్‌కు బర్త్‌డే గిఫ్ట్

## ఓజి నుంచి ఫస్ట్ గ్లింప్స్ విడుదల

పవన్‌కల్యాణ్ హీరోగా నటిస్తున్న చిత్రం 'ఓజీ'సుజీత్ దర్శకత్వంలో డి.వి.వి.ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై డి.వి.వి దానయ్య నిర్మిస్తున్నారు. పవన్‌కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు చెబుతూ 'హంగ్రీ చీతా' పేరుతో మేకర్స్ ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. అర్జున్ దాస్ వాయిస్‌తో మొదలైన ఈ గ్లింప్స్ పవర్‌ఫుల్‌గా ఉంది. పవన్‌కల్యాణ్ ఎలివేషన్స్ చూస్తుంటే రోమాలు నిక్కబోడిచేలా ఉన్నాయి. ఎప్పటిలాగే పవన్‌కల్యాణ్ లుక్స్, పవర్‌ఫుల్ డైలాగ్‌లు అభిమానులకు ఫుల్ ట్రీట్ ఇచ్చేలా ఉన్నాయి. ప్రియాంక ఆరుళ్ మోహన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో ప్రకాశ్‌రాజ్, ఇమ్రన్ హష్మీ, అర్జున్ దాస్, శ్రేయారెడ్డి, హరీశ్ ఉత్తమన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. 'వాడు నరికిన మనుషుల రక్తాన్ని మాత్రం ఇప్పటికీ ఏ తుపాను కడగలేకపోయింది..
అలాంటోడు మళ్లీ తిరిగి వస్తున్నాడు అంటే.. సాలా.. షేక్.. షివర్ ఆ జాయేగా' అంటూ అర్జున్ దాస్ చెప్పిన డైలాగ్ ఆకట్టుకుంటుంది. 'నెత్తురుకు మరిగిన హంగ్రీ చీత. చూపుగాని విసిరితే ఓర కంట డెత్ కోట కన్ఫమ్ అంట... ఎవరికీ అందనిది అతని రేంజ్' అంటూ బ్యాగ్రౌండ్ సాంగ్ అదిరిపోయేలా ఉంది. తమన్ అందించిన సంగీతం గూస్ బంప్స్ ఖాయం అనేలా ఉంది. ఫస్ట్ లుక్.. లాంటివి ఏమీ లేకుండా హంగ్రీ చీతా పేరుతో ప్రేక్షకులకు మాస్ ట్రీట్ ఇచ్చారు 'ఓజి' మేకర్స్





# ఈ ఆస్తిత్వం.. వ్యక్తిత్వం మీరే

## తండ్రి హరికృష్ణకు ఎన్టీఆర్ నివాళి

నందమూరి తారకరామారావు నట వారసుడు హరికృష్ణ నటుడిగాను, రాజకీయ నాయకుడిగాను ఎంతో మంది మనసులు గెలుచుకున్నారు. తెలుగు చిత్రసీమలో తొలి నటవారసునిగా నిలిచిన నందమూరి హరికృష్ణ 'శ్రీకృష్ణావతారం'లో నటించి అలరించారు. నటుడిగా, నిర్మాతగా, క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా వైవిధ్యమైన పాత్రలు పోషించిన హరికృష్ణ రాజకీయాలలోను సత్తా చాటారు. నందమూరి హరికృష్ణ 67వ జయంతి. ఈ సందర్భంగా సినీ, రాజకీయ ప్రముఖులు నందమూరి అభిమానులు ఆయనని స్మరించుకుంటున్నారు. తాజాగా తన తండ్రిని స్మరించుకుంటూ జూనియర్ ఎన్టీఆర్ కూడా ఓ ఎమోషనల్ ట్వీట్ చేశారు.నాన్న మీ 67వ జయంతిన మిమ్మల్ని స్మరించుకుంటూ? ఈ అస్తిత్వం మీరు. ఈ వ్యక్తిత్వం మీరు. మొక్కవోని ధైర్యంతో కొనసాగే మా ఈ ప్రస్థానానికి నేతృత్వం మీరు. ఆజన్మాంతం తలుచుకునే అశ్రుకణం మీరే' ఇట్లు మీ నందమూరి కళ్యాణ్ రామ్, నందమూరి తారకరామారావు అని జూనియర్ ఎన్టీఆర్ ఎమోషనల్ ట్వీట్ చేశారు. కాగా ప్రస్తుతం ఈ పోస్టు వైరల్ అవుతుంది.




# టైగర్ సీక్వెల్

బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ నటించిన ఏక్ థా టైగర్ , టైగర్ జిందా హై సినిమాలు బ్లాక్ బస్టర్ హిట్ అయిన విషయం తెలిసిందే. ఇదే ప్రాంఛైజీలో వస్తున్న తాజా చిత్రం టైగర్ 3. మనీశ్ దర్శకత్వం వహిస్తుండగా యాష్ రాజ్ బ్యానర్‌పై ఆదిత్య చోప్రా నిర్మిస్తున్నాడు. మొదటి రెండు చిత్రాల్లో హీరోయిన్‌గా నటించిన బాలీవుడ్ బ్యూటీ కత్రినాకైఫ్ ఈ చిత్రంలో కూడా హీరోయిన్‌గా చేస్తుంది. బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్ కామియోలో మెస్మరైజ్ చేయబోతున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన ఫస్ట్ లుక్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ క్రమంలో సినిమా నుంచి మేకర్స్ తాజాగా ఓ సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమాని దీపావళి కానుకగా హిందీ, తెలుగు తమిళ భాషల్లో విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. అయితే విడుదల తేదీని మాత్రం మేకర్స్ ప్రకటించలేదు.. ఈ చిత్రంలో ఇమ్రాన్ హష్మీ విలన్‌గా నటిస్తుండగా.. అశుతోష్ రాణా, అనుప్రియా గోయెంకా, రిద్ధి డోగ్రా, అంగద్ బేడి కీలక పాత్రలు పోషిస్తున్నారు.






# స్వీటీ తాజా చిత్రం

అనుష్క శెట్టి తాజా సినిమాకి సంబంధించిన గ్లింప్స్ రిలీజ్ అయింది. 'కథనార్: ది వైల్డ్ సోర్సెరర్' టైటిల్ తో రానున్న ఓ హారర్ సినిమాకి గ్రీన్ సిగ్నెల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇందులో జయసూర్య హీరోగా నటిస్తున్నారు. ఆయన పుట్టిన రోజు సందర్భంగా రిలీజ్ అయిన గ్లింప్స్ నెటిజనుల్ని ఆకట్టుకుంటుంది. కేరళలో జరిగిన కొన్ని వాస్తవ సంఘటనలు ఆధారంగా రోజిన్ థామస్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. రెండు భాగాలుగా తెరకెక్కుతోన్న చిత్రంలో అనుష్క అరుంధతి తరహాలో రోల్ పోషిస్తున్నట్లు సమాచారం. గ్లింప్స్ తోనే ఒణుకు పుట్టించారు. అతీంద్రీయ శక్తులు..క్షుద్ర పూజలు..బ్యాక్ గ్రౌండ్ లో ఆర్ ఆర్ గ్లింప్స్ పై క్యూరియాసిటీని తీసుకొస్తున్నాయి. విజువల్స్ ఆద్యంతం ఆకట్టుకుంటున్నాయి. ఇక ఈ చిత్రాన్ని ఏకంగా 14 భాషల్లో రిలీజ్ చేయడం విశేషం. ఆ రకంగా అనుష్క కెరీర్ లో ఇదే భారీ విడుదల చిత్రంగా చెప్పొచ్చు. ఇప్పటివరకూ తెలుగు..తమిళ చిత్రాలకే పరిమితమైన అమ్మడి క్రేజ్ ఈ సినిమాతో మరింత విస్తరిస్తుంది.





# విద్యార్థులంటే ఇంత నిర్లక్ష్యమా..?

**సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం**

**రంగశాయిపేటలోని సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్‌లో ఆకస్మిక తనిఖీలు**

**ఎంజీఎంలో చికిత్స పొందుతున్న విద్యార్థులకు భరోసా**

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నగరంలోని రంగశాయిపేట ప్రభుత్వ డిగ్రీ సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్ కు చెందిన 26 మంది విద్యార్థినులు ఒక్క సారిగా అస్వస్థతకు గురి కావడంపై వరంగల్ కలెక్టర్ పి.ప్రావీణ్య సీరియస్ అయ్యారు. విద్యార్థులంటే ఇంత నిర్లక్ష్యమా అంటూ సిబ్బందిపై మండి పడ్డారు. కంటికి రెప్పలా చూసుకోవాల్సిన విద్యార్థులను గాలికి వదిలేశారా అంటూ ప్రశ్నించారు. 26 మంది విద్యార్థినులు జ్వరంతో బాధపడుతుంటే సిబ్బంది ఏం చేస్తున్నట్టు అంటూ నిలదీశారు. శుక్రవారం సాయంత్రమే వీరిని ఎంజీఎంలో చేర్పించి వైద్యం అందిస్తుండగా శనివారం కలెక్టర్ వారిని పరామర్శించారు. విద్యార్థుల్లో భరోసా నింపారు. ప్రమాదం ఏమి లేదు.. ప్రభుత్వం మీకు అండగా ఉంటుందంటూ హామీ ఇచ్చారు.

## హాస్టల్‌లో ఆకస్మిక తనిఖీలు..

వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణతో కలిసి కలెక్టర్ ప్రావీణ్య ఎంజీఎంనుంచి నేరుగా రంగశాయిపేటలోని ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ బాలికల హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆమె స్వయంగా వంటగది, నిల్వ ఉన్న ఆహార ధాన్యాలను, భోజనశాల, తాగునీటికి వనియోగించే భావి, వాటర్ ప్లాంట్లను ఆమె పరిశీలించారు. అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలను చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులంటే ఇంత నిర్లక్ష్యమా అంటూ ప్రిన్సిపాల్ ను నిలదీశారు. అసలు సిబ్బంది ఎం చేస్తున్నట్లు అంటూ ప్రశ్నించారు. అనంతరం ప్రిన్సిపాల్, సిబ్బందితో సమావేశం నిర్వహించి కొన్ని సూచనలు చేశారు. తరగతి గదిలో విద్యార్థుల సామాన్లు పెట్టకుండా చూడాలని, హాస్టల్ గదిలో మంచాలను ఏర్పాటు చేయాలని, మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, సురక్షితమైన తాగు నీటిని సరఫరా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వంట పాత్రలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, వంటకు శుభ్రమైన నీరు వాడాలని, ఆకుకూరలను, కూరగాయలను పూర్తిగా కడిగిన తర్వాతే వాడు వాడాలని, ఆహారం నిల్వ ఉన్న గదిలోకి ఎలుకలు, క్రిమి కీటకాలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం డీఎంహెచ్ ఓ వెంకటరమణ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సురక్షితమైన నీటిని మాత్రమే తాగాలని, వండిన ఆహార పదార్థాల పైన మూతలు ఉంచాలని, ఆహారం తినే ముందు, మలవిసర్జన తర్వాత కాళ్లు, చేతులు సబ్బుతో కడుక్కోవాలని, ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, కుళ్ళిపోయిన ఆహార పదార్థాలు తినకూడదని, వేడివేడి పదార్థాలు మాత్రమే తినాలని, విద్యార్థులకు దోమలు కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరికైనా జ్వర తీవ్రత లేదా అనారోగ్య సమస్యలు ఉన్నట్టయితే వారిని 108 వాహనం సాయంతో ఎంజీఎం తరలించాలని, లేదా దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి వైద్య సేవలు అందించాలన్నారు.

# తూర్పు బీజేపీకి భారీ షాక్

**33వ డివిజన్ అధ్యక్షుడితో సహా పలువురు బీఆర్ఎస్‌లో చేరిక**

**గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే నన్నపునేని**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గ బీజేపీకి భారీ షాక్ తగిలింది. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులైన బీజేపీ 33వ డివిజన్ అధ్యక్షుడు కొంక భాస్కర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉచ్చంతుల శిరీష, శక్తి కేంద్ర ఇంచార్జ ఉచ్చంతుల రాకేష్, బూత్ అధ్యక్షుడు వీర్ల వేణు, శ్రీ రామోజు ప్రదీప్, మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఉచ్చంతుల లత, బీజేపీ మాజీ అధ్యక్షుడు పొనుగోటి రాజుతో పాటు డివిజన్ లోని 100 మంది యూత్, మహిళలు బీజేపీకి రాజీనామా చేసి శనివారం బీఆర్ఎస్ లో చేరారు. వీరికి తూర్పు ఎమ్మెల్యే నరేందర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ బీజేపీ పని అయిపోయిందని, బీజేపీ నాయకత్వాన్ని వారి నాయకులే నమ్మే పరిస్థితి లేదన్నారు. ఆ పార్టీలో ఉంటే ఎదుగుదల ఉండదన్నారు. అందుకే అందరూ మూకుమ్మడిగా బీఆర్ఎస్ లో చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్, 39వ డివిజన్ కార్పొరేటర్ సిద్ధం రాజు, డివిజన్ అధ్యక్షులు వినయ్, ఎర్రోజుల నరేష్, గడ్డం రాజు, దోరం ఆనంద్, బైరి ప్రతాప్, సతీష్, రావుల భిక్షపతి, రాఘవ, కట్కూరి రాజేష్, యూత్ అధ్యక్షుడు గుగులోత్ ధర్మేందర్, పూజారి దిలీప్ కుమార్, కుమార్, రాజశేఖర్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





# ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం

**ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రజా సంక్షేమమే బీఆర్ ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాజీపేట పరిధిలోని 47, 63 డివిజన్లలో పలు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా కోటి రూపాయల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. 47వ డివిజన్ రాంనగర్ కడిపికొండ రోడ్డులో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులను ప్రారంభించారు. 63వ డివిజన్ కాజీపేట అంబేద్కర్ నగర్ లో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ కి శంకుస్థాపన చేశారు. బృందావన్ కాలనీలో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

# సైబర్ నేరాలకు చెక్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** సైబర్ నేరాల నియంత్రణ, బాధితులకు సత్వర సేవల కోసం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా టెక్నాలజీ వినియోగంతో పాటు అదే స్థాయిలో సైబర్ నేరాలపై ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. అయితే సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయు స్థలాన్ని శనివారం క్షేత్ర స్థాయిలో అధికారులతో కలిసి సీపీ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ లోని కమాండ్ కంట్రోల్ భవన ప్రాంగణంలో సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు అవసమైన మౌళిక సదుపాయల ఏర్పాటు పాటు, అధికారులు, సిబ్బంది కేబిన్లు, సైబర్ ల్యాబ్ ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులతో చర్చించ్చారు. అనంతరం సీపీ మాట్లాడుతూ సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ ద్వారా సైబర్ బాధితులకు వేగంగా సహాయాన్ని అందజేయడంతో పాటు, సైబర్ కేసులు నమోదు చేయడం, దర్యాప్తు, నేరస్తుల అరెస్టు చేపడుతామన్నారు. ఇందుకుగాను ఒక ఏసీపీ, ఒక ఇన్స్ స్పెక్టర్, ముగ్గురు ఎస్సైలు, ముగ్గురు హెడ్ కానిస్టేబుళ్ళు, పన్నెండు మంది కానిస్టేబుళ్ళు ఈ సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తారన్నారు. సైబర్ బాధితులు ట్విట్టర్, ఫేస్ బుక్, ఇన్ స్టాగ్రామ్ ద్వారా గాని https://wa.me/918712672222 లింక్ ద్వారా గాని ఫిర్యాదు చేయవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు సంజీవ్, సురేష్ కుమార్, ఏసీపీలు విజయ్ కుమార్, జనార్ధన్ రెడ్డి, నాగయ్య, అనంతయ్య, ఇన్స్ స్పెక్టర్లు లక్ష్మీ నారాయణ, సంతోష్, ఆర్.ఐ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## బందోబస్తు పరిశీలన..

వల్మిడి శ్రీ సీతా రామచంద్రస్వామి దేవాలయ పున: ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరు కానున్న నేపథ్యంలో అందుకు సంబందించిన బందోబస్తు ఏర్పాట్లను వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ శనివారం అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ జోన్ డీసీపీ సీతారాం, ఏసీపీలు సురేష్, పాలకుర్తి సర్కిల్ ఇన్ స్పెక్టర్ విశ్వేశ్వర్, ఎస్. ఐ శ్రీకాంత్, రాయపర్తి ఎస్. ఐ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంతరిక్ష పరిశోధనల్లో మరో అడుగు

**నింగిలోకి దూసుకెళ్లిన ఆదిత్యా ఎల్-1 శాటిలైట్**

**సూర్యుడిపై పరిశోధనలకు ఇస్రో ప్రయత్నం**



**వరంగల్ వాయిస్, శ్రీహరికోట :** అంతరిక్ష పరిశోధనల్లో మరో అడుగు పడింది. వరుస విజయాల ఉత్సాహంతో ఉన్న ఇస్రో..చంద్రయాన్ స్ఫూర్తితో ఇప్పుడు ఆదిత్యుడిని అందుకునే ప్రయత్నంలో ఉంది. సూర్యుడిపై పరిశోధనలకు గాను ఆదిత్యా ఎల్-1 శాటిల్కైట్‌ని శనివారం నింగిలోకి ప్రవేశ పెట్టగా అది విజయవంతంగా దూసుకెళ్లింది. షార్ రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి సరిగ్గా 11.50 గంటలకి నిప్పులు చెరుగుతూ నింగిలోకి పీఎస్ఎల్వీ సీ-57 రాకెట్ దూసుకెళ్లింది. 63 నిమిషాల పాటు 235 కి.విరీ దూరం నింగిలోకి ప్రయాణించిన అనంతరం భూ స్థిర కక్ష్యలోకి ఆదిత్యా ఎల్-1 శాటిల్కైట్‌ని పీఎస్ఎల్వీ సీ-57 రాకెట్ ప్రవేశపెట్టనుంది. మిషన్ ఆదిత్య ప్రయోగానికి సుమారు రూ.378 కోట్లు ఇస్రో వెచ్చించింది. ఈ ప్రయోగంతో షార్‌లో తీవ్ర ఉత్కంఠ చోటు చేసుకుంది. మిషన్ ఆదిత్య విజయంపై ఇస్రో శాస్త్రవేత్తలు గట్టి ధీమాతో ఉన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com